ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బ్, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు
ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9666556646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి

సోమవారం, డిసెంబర్ 22, 2025





# మహిళలకు గుడ్ న్యూస్

## తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..!

**హైదరాబాద్, డిసెంబరు 21 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహిళా ప్రయాణికులకు ప్రత్యేక కార్డులు పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇవాళ(ఆదివారం) ప్రజా భవన్‌లో ఆర్టీసీ, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అనంతరం సంక్షేమ పథకాల అమలుపై కీలక సూచనలు చేశారు.

-మిగతా 2లో..





# నేడు నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

-ప్రమాణ స్వీకారానికి ముస్తాబైనా గ్రామ పంచాయితీలు

-ప్రమాణం చేయనున్న సర్పంచ్ లు,వార్డు సభ్యులు



2 లో

# ఇక ఆర్మూర్ అభివృద్ధి పై ద్రుష్టి పెడతా

- హామీ ఇచ్చిన మంత్రి సీతక్క -ఆర్మూర్ అభివృద్ధికి నిధులు ఇవ్వండి

-మంత్రి ని కోరిన వినయ్ రెడ్డి

**ఆర్మూర్,డిసెంబర్21(ప్రజాజ్యోతి)**

ఆర్మూర్,తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రికి మరో మారు వినతి పత్రం ఇచ్చిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,విషయంఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పంచయత్ రాజ్ రోడ్లు వంతెన పునర్నిర్మాణం-పనుల మంజూరు కోసం అభ్యర్ధన.ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పంచయత్ రాజ్ డిపార్ట్మెంట్ రోడ్‌లు గ్రామానికి మరో గ్రామానికి రహదారి లేక



-మిగతా 2లో..

# బోధన్ లో అర్ధరాత్రి దొంగల బీభత్సం.





### బంగారు దుకాణాల్లో భారీ చోరీ.లక్షల్లో నష్టం.

**బోధన్ డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు మరోసారి రెచ్చిపోయారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న బంగారు దుకాణాలను లక్ష్యంగా చేసుకున్న దొంగలు, షట్టర్లను పగలగొట్టి భారీ చోరీకి పాల్పడ్డారు.

ఈ ఘటనలో సుమారు 34 తులాల బంగారం, 14 తులాల వెండి ఆభరణాలు, 2 కిలోల వెండి బిస్కెట్లు, అలాగే లక్ష రూపాయల నగదు దొంగలు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. ఈ దొంగతనంతో లక్షల్లో నష్టం వాటిల్లిందని దుకాణ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ, దొంగల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

అయితే, పట్టణంలో వరుసగా దొంగతనాలు జరుగుతుండటంతో పోలీసుల నిఘాపై ప్రజల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేరాల నియంత్రణలో పోలీసులు విఫలమవుతున్నారని, రాత్రి గస్తీని మరింత పటిష్టంగా నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనతో బోధన్ పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దొంగలను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

# నేడు నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్21(ప్రజాజ్యోతి):**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల తీర్పుతో విజయం సాధించిన నూతన సర్పంచులు,వార్డు సభ్యులు నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకోసం సంబంధిత అధికారులు ఏర్పా ట్లు చేసారు.గ్రామపంచాయతీల్లో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశారు.గ్రామ పంచాయతీ కార్యాలయాలు,సభ మండపాల్లో వేదికల ఏర్పాట్లు,శుభ్రత పనులు చేపట్టారు.పలుచోట్ల కొత్త సర్పంచ్‌లు సొంతఖర్చులతో జీపీ భవనాలకు రంగులు,ఏమైనా మరమ్మతులు ఉంటే చేయించారు కొన్నిచోట్ల కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమకు అనుగుణంగా వాస్తు మార్పులు సైతం చేయించుకుంటున్నారు. వాస్తు మార్పుల్లో భాగంగా భావనాల కిటికీలు డోర్లను సైతం సొంత ఖర్చులతో మార్చుకుంటున్నారు.ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,గ్రామస్తులు హాజరయ్యే అవకాశం ఉండటంతో గ్రామాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ఇదిలా ఉండగా ఇప్పటికే నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించేందుకు మండలంలోని వివిధ గ్రామాలవారీగా ప్రత్యేక అధికారులను నియమించారు.

**ముగియనున్న 'స్పెషల్' పాలన**

నాగిరెడ్డిపేట్ మండలంలో రెండవ విడతలో సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించిన విషయం తెలిసిందే.అయితే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన తర్వాత 2024 ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ప్రారంభమైన స్పెషలాఫీసర్ల పాలన కొనసాగింది.సోమవారం నుంచి కొత్త సర్పంచ్?ల చేతుల్లోకి గ్రామ పాలన పగ్గాలు వెళ్లనున్నాయి. దీంతో స్పెషలాఫీసర్ల పాలన ముగియనుంది.

**పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక భారం**

రెండు సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాకపోవడంతో గ్రామాల్లో అభివ ృద్ధి కుంటుపడింది. దీంతో పంచాయతీ కార్యదర్శులే గ్రామాల్లో నిర్వహణ బాధ్యతలు చూసుకోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పులు తెచ్చి పెట్టినా బిల్లులు రాలేవు. ఈనెలలో జరిగిన ఎన్నికల ఖర్చు సైతం పంచాయతీ కార్యదర్శులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నేడే ప్రమాణ స్వీకారం

ఈనెల 20వ తేదీన గ్రామపంచాయతీల పాలక మండలి ప్రమాణ స్వీకారం ఉండగా అనివార్య కారణాలతో వాయిదా వేశారు.దీంతో నేడు (సోమవారం) సంబంధిత అధికారులు గ్రామపంచాయితీల్లో ప్రమాణస్వీకార కార్యక్రమాల కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, గ్రామాలవారీగా నియమించిన ప్రత్యేక అధికారులు సర్పంచ్‌లు,వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.నేడే కొత్త పాలకవర్గాలతో పంచాయితీల మొదటి సమావేశం జరగనుంది.

**సమస్యల స్వాగతం**

రెండు సంవత్సరాలుగా నిధులు లేక గ్రామాల్లో చాలా సమస్యలు పేరుకుపోయాయి.నూతన సర్పంచ్‌లకు సమస్యల పరిష్కారం సవాల్‌గా మారనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు విడుదలైతేనే సమస్యలకు పరిష్కారం లభించనుంది.కొత్త పాలకవర్గం రావటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలకు సరైన పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నారు.

# ఇక ఆర్మూర్ అభివృద్ధి పై దృష్టి పెడతా

ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృశ్య మరియు రోడ్లు బాగా లేనందున ప్రజలు ఇబ్బందులవుతు ప్రమాదాలు కావడం మరియు లో లెవల్ వంతెన వలన వర్షాకాలం రహదారులు చెడిపోవడం,మునిగి పోవడం వలన ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది.రోడ్ల విస్తరణఆలూర్ మండలం గుత్ప %డ% కల్లేడి గ్రామాల మధ్యవంతెన నిర్మాణం కోసం 2 కోట్ల 50 లక్షల రూపాయలు నిధుల కోసం.మాక్లూర్ మండలం మెట్టు ,గొట్టిముక్కలను కలుపుతూ లాక్మపూర్ వరకు సుమారు 1.6 కిలోమీటర్ ల రోడ్డు కోసం 1కోట్ల 52 లక్షల రూపాయలు నిధుల కోసం.మాక్లూర్ మండల కేంద్రం,మాక్లూర్ ఎస్సి కాలనీ నుండి ముల్లంగి వరకు సుమారు 1.5 కిలోమీటర్ల రోడ్డు కోసం 1కోట్ల 42 లక్షల 50 వేల రూపాయలు నిధులు కోసం.ఆర్మూర్ మండలం మంథాని గ్రామం నుండి సుమారు రామ్ పూర్ వరకు 4.95 కిలోమీటర్ల రోడ్డుకు 4 కోట్ల 70 లక్షల,25వేల రూపాయలు నిధుల కోసం డొంకేశ్వర్ మండలం మారంపల్లి రోడ్ నుండి డొంకేశ్వర్ రోడ్డువరకు బైపాస్ సుమారు 3.70 కిలోమీటర్ల రోడ్డును 3కోట్ల 51 లక్షల 50 వేల రూపాయలను నిధుల కోసంనందిపేట్ మండలం ఖుద్వంపూర్ గ్రామంలో నందిపేట్ మెయిన్ రోడ్డు నుండి ఎల్లమ్మ మందిరం వరకు ఘాట్ రోడ్డు నిర్మాణం కొరకు సుమారు 1.5 కిలోమీటర్ల కోసం 1కోటి 42 లక్షల 50 రూపాయల నిధులు కోసం పైన పేర్కొన్న రహదారులను, వంతెనలు ఆమోదం తెలిపలని మంత్రి దనసరి సీతక్క ను కోరిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,

### జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా దయాకర్ రెడ్డి నియామకం.







**రెంజల్, డిసెంబర్ 21( ప్రజాజ్యోతి ) :**

నిజామాబాద్ జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా దయాకర్ రెడ్డి, ఈసీ మెంబర్ గా ఏజాస్ హైమద్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయనను జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ అధ్యక్షులు నల్ల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ సుధాకర్, ట్రెజరర్ మోర సాయిలు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయనకు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో రెంజల్ మండల కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ ఉపాధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిధులు వస్తేనే గ్రామాల్లో అభివృద్ధి పనులు

### కొత్త సర్పంచ్ లకు కత్తి మీద సామె నేడే భాధ్యతల స్వీకరణ

మోర్తాడ్ డిసెంబర్ 21(ప్రజా జ్యోతి) ఎన్నో హామీలు ఇచ్చి తాయిలాలు పంచి గెలిచిన కొత్త సర్పంచ్ లకు పదవి కత్తి మీద సామె. ఫలితాలు వచ్చి నాలుగు రోజులు గడుస్తున్నా అధికారికంగా నేడు భాధ్యతలు చేపట్టానున్నారు. గ్రామాల్లో అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలను చేపడుతున్నారు. చాలావరకు అన్ని గ్రామాల్లోనూ ఉదయం పదిగంటల ప్రాంతంలో ప్రమాణస్వీకారం అధికారులు ఏర్పాటు చేశారు.

# మహిళలకు గుడ్ న్యూస్

లాభాల్లోకి ఆర్టీసీ: మల్లు భట్టి విక్రమార్క

మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.255 కోట్ల ట్రిప్స్ పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. పీఎం ఈ- డ్రైవ్ కింద హైదరాబాద్‌కు 2,800 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని, నిజామాబాద్, వరంగల్‌కు 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించామని తెలిపారు. ఆర్టీసీ పీఎఫ్ బకాయిలు రూ.1,400 కోట్ల నుంచి రూ.660 కోట్లకు తగ్గించామని పేర్కొన్నారు.

వచ్చే విద్యా సంవత్సరం తొలి రోజునే పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ పంపిణీకి చర్యలు చేపట్టామని తెలిపారు. నాయీ బ్రాహ్మణ, రజక సంఘాలకు ఉచిత విద్యుత్ బిల్లుల నెలవారీ విడుదల చేస్తున్నామని అన్నారు. 100 ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఒకేసారి అనుమతి ఇచ్చామని.. ఇందుకోసం కార్పొరేట్ స్థాయి భవనాల నిర్మాణం చేస్తున్నామని వివరించారు. గురుకులాల కోసం రూ.152 కోట్లు విడుదల చేశామని తెలిపారు. 30 వేల కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేశామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పేరు మార్పు ఉపసంహరించుకోవాలి

- ఏ ఐ కె ఎం ఎస్
- కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి కేంద్రానికి సూర నరసయ్య డిమాండ్
- విద్యుత్, విత్తన బిల్లులకు వ్యతిరేకంగా  నిరసన
- కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం
- ఉపాధి హామీ పేరుతో కూలీలను దూరం చేసే కుట్ర
- రైతు, కూలీలకు నష్టం చేసే విధానాలు వెంటనే రద్దు చేయాలి

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 21. (ప్రజాజ్యోతి)**

గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చే నిర?యాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షుడు సూర నరసయ్య డిమాండ్ చేశారు. కూలీల పక్షాన నిజమైన నిబద్ధత ఉంటే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకు ఆరు వందల రూపాయల కూలీని అమలు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

కామారెడ్డిలో ఆదివారం ఏ ఐ కె ఎం ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఉపాధి హామీ పథకం పేరు మార్పు రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణ బిల్లులు, విత్తన బిల్లులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందరరేగా సూర నరసయ్య మాట్లాడుతూ, 125 రోజుల ఉపాధి పేరుతో అనేక నిబంధనలు పెట్టి కూలీలను పనుల నుంచి దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని




ఆరోపించారు. రైతులకు నష్టకరమైన విద్యుత్ సంస్కరణలతో మోటార్లకు మీటర్లు బిగించే యత్నాలు తీవ్రంగా కొనసాగుతున్నాయని చెప్పారు. నూతన విత్తన చట్టం రైతుల హక్కులను దెబ్బతీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న అలీ, నాయకురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవం

## సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్

**రామారెడ్డి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో నూతన సర్పంచ్ గా నేడు ప్రమాణ స్వీకారం చేయనున్న బండి ప్రవీణ్ కుమార్, రామారెడ్డి గ్రామపంచాయతీ గ్రామ చరిత్రలో ఒక కీలక ఘట్టానికి ఘనమైన చరిత్ర పుటలో అరుదైన ఘనత పొందుతున్న అతి చిన్న వయసులో మేజర్ గ్రామపంచాయతీకి సర్పంచ్ గా ఎన్నుకున్న గ్రామ ప్రజానీకానికి ఆహ్వానం గ్రామ ప్రజల అపార విశ్వాసంతోగ్రామ భవిష్యత్తు దిశను నిర?యించబోయేనూతన నాయకత్వానికి నాంది పలుకుతూ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల,సంయుక్త ప్రమాణస్వీకార మహోత్సవం నేడుఉదయం 10:00 గంటలకు

గ్రామ ఐక్యతను నిలబెట్టేందుకు గ్రామ ప్రథమ పౌరునిగా ఎన్నుకున్న మీయొక్క ఆదరాభిమానాలతో మీ ముందుండి అభివృద్ధి దిశలో ఆత్మగౌరవంతో నూతన అధ్యాయానికి అవకాశం ఇచ్చిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ నిస్వార్థ సేవతో కులమతాలకు అతీతంగా, ఈ యొక్క కార్యక్రమానికి గ్రామ యువత, మహిళలు, యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు,



అధికార ప్రతినిధులు అందరికీ ఆహ్వానం తెలుపుతూ రామారెడ్డి పాలకవర్గం రామారెడ్డి గ్రామ సర్పంచ్ గా మీ అందరికీ స్వాగతం.

# డిడిఎన్ రాష్ట్ర అధ్యక్షులకు ఆహ్వానం

**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 21. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డిలోరాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాస్తు శర్మ ధూప దీప నైవేద్య అర్చక సంఘం నేడు జరగనున్న ఉమ్మడి జిల్లాలో 700 మంది పూజారులతో కార్యక్రమం ఉన్నందున ఆదివారం సాయంకాలం కామారెడ్డి జిల్లా పురోహిత సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు అంజన్నప్ప రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శీర్ల వంచ కృష?మాచార్యులు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ జగదీష్ రాజశేఖర్ మండల అధ్యక్షులు మండల వచ్చిన వారు పూజారులు పాల్గొని అధ్యక్షులకు గజమాలతో సత్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పూజారులందరికీ అన్ని విధాలుగా సహకారాలు అందిస్తానని రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ రావు శర్మ మాట్లాడుతూ ఉన్న ఉమ్మడి జిల్లాల్లో అన్ని సమస్యలపై ఈ పోరాటానికి సిద్ధంగా ముందుగా ఉమ్మడి కామారెడ్డి నిజామాబాదు జిల్లాల లో మీటింగ్ నిర్వహిస్తున్నాము అన్నారు నేడు జరిగే కార్యక్రమంలో 678 మంది పూజారులు పాల్గొని దాదాపు మూడు కిలోమీటర్లు ర్యాలీగా వెళ్లి సమస్యలపై కలెక్టర్ ఆఫీస్ కు వెళ్లి ఏసి కి వినతి పత్రాన్ని సమర్పిస్తూ ఇదే సూర్తితో ఉమ్మడి పది జిల్లాలు భాగ్యనగరంలో కూడా ఉంటుంది అన్ని జిల్లాలు తిరిగాలని పూజారులను మరి ప్రభుత్వమే ఆదుకోవాలని జీతాలు చాలీసాలని జీతాలు ఈ జీతాలతో 6000 జీతం 4000 మరి ధూప దీపానికిఇస్తున్నారు ఈరోజులలో ఏమైనా మనిషి బ్రతకడానికి సరిపోతున్నాయా కనుక పూజారుల బాధను ప్రభుత్వానికి తెలియజేసే బాధ్యత రాష్ట్ర అధ్యక్షునిగా అన్ని జిల్లాల తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి మన సమస్యలను గుర్తు చేస్తానని అందుకే ప్రారంభం ఉమ్మడి జిల్లా నుండి మొట్టమొదలు కామారెడ్డి శ్రీ రామకృష? వైదిక దరువుపేట సమీపంలో నాగ లింగేశ్వర ఆలయం నందు సన్మానించడం జరిగింది.



# యువత రాజకీయాల్లోకి రావాలి



**బిక్కనూరు, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

బిక్కనూరు పట్టణంలోని 16వ వార్డు నెంబర్ గా కర్రోళ్ల రాజు గెలిచిన సందరరేగా కామారెడ్డి లోని యువజన నాయకుడు గంప శశాంక్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందరరేగా గంప శశాంక్ రాజును శాలువాతో సత్కరించి,ప్రస్తుత ఉన్న రాజకీయ పరిస్థితులలో యువత రాజకీయాల్లోకి రావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడాలని, రానున్న ఎన్నికల్లో  పార్టీ బలోపేతానికి కృషి చేసి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపించే దిశగా యువ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చాడు.

# చిన్ననాటి మిత్రునికి ఘనంగా సన్మానం



**రామారెడ్డి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రామారెడ్డి గ్రామపంచాయతీ పరిధిలోని 3వ వార్డు నుండి గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ  సినియర్ నాయకుడు పిప్పరి లింబాద్రి ఘనవిజయం సాధించారు.దీనిని పురస్కరించుకొని కాలభైరవ స్వామి దేవస్థానం సన్నిధిలో చిన్ననాటి మిత్రులు ఘనంగా సన్మానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న చిన్ననాటి మిత్రులు సామాల గణపతి, నామాల గంగాధర్, గొల్లపల్లి లక్ష్మా గౌడ్, పొట్టిగారి దేవేందర్, కుకుట్ల శ్రీనివాస్, శివరాం బాలగౌడ్, సుప్పని గంగాధర్, సంగీ గంగాధర్, బుద్దల రాజయ్య, జిల్లా శశిభూషన్,పాల్గొని మున్ముందు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటు ఘనంగా సన్మానించారు.

# వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

**రామారెడ్డి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామ పరిధిలో ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు వైకుంఠ ఏకాదశి సందరరేగా ఉత్సవాలు నిర్వహించుట కొరకు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కమిటీ సభ్యుల సహకారంతో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# గార్గుల్ జిల్లాపరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

## 15 ఏళ్ల తర్వాత ఒక్కటైన మిత్రులు

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 21 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఆదివారం గతజ్ఞాపకాలనునెమరువేసుకుంటూ, చిన్ననాటి మిత్రులను కలుసుకున్న ఆనందంలో గర్గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జిల్లా పరిషత్ హై స్కూల్) ఆవరణ కోలాహలంగా మారింది. 2009–2010 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు, సుమారు 15 సంవత్సరాల తర్వాత ఆదివారం/ఈరోజు పాఠశాల వేదికగా కలుసుకున్నారు. ఎన్నాళ్ళో సాగని ఈ ప్రయాణంలో, ఎక్కడెక్కడో స్థిరపడిన మిత్రులంతా ఒకచోట చేరడంతో అక్కడ ఆత్మీయ వాతావరణం నెలకొంది. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని, తమ కుటుంబ విషయాలను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగ, వ్యాపార విశేషాలను పంచుకున్నారు. పాఠశాల తరగతి గదుల్లో తాము చేసిన అల్లరిని, చదువుకున్న రోజులను గుర్తుచేసుకుని మురిసిపోయారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని మంచి స్థాయిలో ఉన్నారని సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు



అన్నారు అనంతరం అందరూ కలసి భోజనాలు చేసుకుంటూ ప్రతి 5 సంవత్సరలకు కలవాలి అనుకున్నారు

# గాంధారిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్, పాలకవర్గానికి ఘన సన్మానం







**గాంధారి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం గాంధారి మండల కమిటీ ఆధ్వర్యంలో భోగేశ్వర ఆలయంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్ మమ్మాయి రేణుక%--%సంజీవ్ యాదవ్, ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్తో పాటు పాలకవర్గ వార్డు సభ్యులు పాల్గొన్నారు. సంఘం మండల కమిటీ సభ్యులు వారికి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం గాంధారి మండల కమిటీ అధ్యక్షులు బండి రాజులు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ నూతన కార్యవర్గంలో యువతరం బాధ్యతలు స్వీకరించడం ఎంతో ఆనందకరమని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గాంధారి ప్రజల మన్ననలు పొందాలని సర్పంచ్ మరియు పాలకవర్గానికి సూచించారు. అలాగే గాంధారిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు నూతన పాలకవర్గం చొరవ చూపి ప్రజల కలను సాకారం చేయాలని కోరారు. ?? స్పందించిన నూతన సర్పంచ్ మమ్మాయి రేణుక%--%సంజీవ్ యాదవ్ ఈ అంశాలపై పూర్తి స్థాయిలో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గాంధారి మండల అధ్యక్షులు నేరెళ్ల సంతోష్, అధ్యక్షులు బండి రాజులు, ఉపాధ్యక్షులు చీమల్‌వార్ శ్రీనివాస్, క్యాషియర్ సామల రాజులు, తూర్పు రమేష్, వంజరి రాకేష్, సిందే నితిన్, దోళ్లు లక్ష్మణ్, తూర్పు సందీప్, తాటిపాముల శివకుమార్, మోతీలాల్, ఆరె కటిక రవి, నవీన్, తాటిపాముల సత్యం తదితరులు పాల్గొన్నారు



## నేడు పదవ వార్డ్ సభ్యులు గా కర్రెం. బాలరాజు. ప్రమాణ శ్రీకారం

**రామారెడ్డి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా. రామారెడ్డి. మండలం.మద్దికుంట.గ్రామ. 10వ వార్డు. మెంబర్ గా కర్రెం. బాలరాజ్. నేడు పాలక వర్గం సభ్యులు గా ప్రమాణం స్వీకారం చేయనున్నారు. బాలరాజ్ మాట్లాడతూ నన్ను గెలిపించిన ప్రజలకు ఎప్పటికి రుణ పడి ఉంటాను. వారికీ ఆపదలో ఎలాంటి సమస్య ఉన్న ముందు ఉంటాను. నన్ను గెలిపించిన ప్రజలకు. ఎల్లప్పుడూ మీ పాద సేవ లో ఉండి సహాయం చేస్తాను నా వంతు సహాయం చేస్తాను ఎల్లప్పుడూ మీకు సేవకుడు గా పని చేస్తాని భారత రాజ్యాంగం పట్ల నిబత్తతో పని చేస్తాని తెలిపారు.

# గ్రామాభివృద్ధికి యువతే శక్తి: సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్




**రాజంపేట డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజంపేట మండల కేంద్ర గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించిన యువ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్‌కు ఆదివారం స్నేహబంధం సిండికేట్ సభ్యులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, రానున్న రోజుల్లో యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు మంచి పాలన అందించాలని పిలుపునిచ్చారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహబంధం మిత్రులు విజయ్ కుమార్, మచ్చ భాస్కర్, బుర్ర నరేష్ గౌడ్, బద్రి స్వామి, పందుల చిన్న స్వామి, మ్యాదరి శ్రీకాంత్, పల్లె రమేష్ గౌడ్, బక్కోళ్ల బాల్ నర్స్, మాణిక్య కిరణ్, సుతారి స్వామి తదితరులు పాల్గొని సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లకు అభినందనలు

### ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలంగా నిలిచింది: హరీష్ రావు

**గాంధారి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన నూతన సర్పంచ్‌లను మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు టి. హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొని గెలిచిన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు మాట్లాడుతూ, ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అధిక సంఖ్యలో స్థానాలు కైవసం చేసుకుందని అన్నారు. ఇది పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ నాయకత్వాన్ని వారు ప్రత్యేకంగా అభినందించారు. రానున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో మరింత ఉత్సాహంతో పనిచేసి మరిన్ని స్థానాలు సాధించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గెలుపు అనేది బాధ్యతను పెంచుతుందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవ చేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ఉండి కష్టపడి పని చేస్తేనే ప్రజల విశ్వాసం నిలబడుతుందని తెలిపారు. అలాగే ఓడిన వారు నిరాశ చెందకుండా భవిష్యత్తుపై ఆశతో ముందుకు సాగాలని, గెలిచిన వారు బాధ్యతతో పనిచేసి మళ్లీ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. రెండేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధారి మాజీ జడ్పీటీసీ సభ్యులు తానాజీ రావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు కొలువుదీరునున్న ఐదేళ్ల పాలకవర్గం

**-సర్పంచ్ తో పాలకవర్గానికి ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేసిన అధికారులు**
**- గ్రామపంచాయతీ కార్యాలయాలకు కలరింగ్ రిపేర్ పనులు చేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది**



గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తికావడంతో కొత్తగా ఎన్నికైన పాలకవర్గాలు నేడు కొలువుదీరనున్నాయి. దీంతో ఎల్లారెడ్డి మండలంలోని మొత్తం 31 గ్రామ పంచాయతీలలో 31 మంది నూతన సర్పంచులే గెలుపొందారు. ఇందులో యువ సర్పంచులు కూడా ఉన్నారు. 31 గ్రామ పంచాయతీలకు 16 మంది మహిళ సర్పంచ్లే ఉన్నారు. దీంతో మండలంలో కొన్ని గ్రామపంచాయతీలో గ్రామ పంచాయతీ కార్యాలయాలకు రిపేర్లు క్లీనింగ్ రంగులు వేశారు. కొత్త పాలకవర్గాలు కొలువుదీరేందుకు ప్రభుత్వం ఎలాంటి పన్ను కేటాయించినప్పటికీ కొన్నిచోట్ల గ్రామపంచాయతీలోని జనరల్ ఫండ్స్ ద్వారా మరికొన్ని చోట్ల నూతనంగా ఎన్నికైన సర్పంచులు తమ సొంత నిధులతో బిల్డింగ్ లకు రంగులు వేయడం కిటికీలు డోర్లకు ఫ్యాన్లు లైట్ల రిపేరింగ్ పనులు చేపట్టారు. కొన్నిచోట్ల కొత్తగా ఎన్నికైన సర్పంచులు తమకు అనుగుణంగా వాస్తు మార్పులు సైతం చేయించుకుంటున్నారు. వాస్తు మార్పుల్లో భాగంగా భావనాల కిటికీలు ధ్వజరాలను సొంత ఖర్చులతో మార్చుకుంటున్నారు. రెండేళ్లు పాలకవర్గం లేక నిరాదరాగనకు గురైన పంచాయతీ బిల్డింగులు ప్రస్తుతం కొత్త హంగులను సంతరించుకుంటున్నాయి. ప్రమాణ స్వీకారానికి కావలసిన పత్రాలను ఇతర ఏర్పాట్లను ఒకరోజు ముందే అధికారులు రెడీ చేసుకున్నారు. ఇదిలా ఉండగా గతంలో సర్పంచ్ గా కొనసాగిన వారు తమ సొంత డబ్బులతో కొన్ని పెట్టుకున్నామని చెప్పి గ్రామపంచాయతీ భవనాలు ఉన్న కుర్చీలు ఇతర సామాగ్రిని తీసుకెళ్లినట్లు సమాచారం.

**ప్రమాణ స్వీకరణ బాధ్యత**

నూతన కమిటీల ప్రమాణస్వీకారం బాధ్యతను ఆయా గ్రామాల ఎల్లారెడ్డి ఎంపీడీవో తహెరా బేగం అధికారులకు అప్పగించారు. ఒక్కొక్కరు ఒక్కొక్క గ్రామాలకు ఇన్చార్జి ఇచ్చారు. వారి సమక్షంలోనే ప్రమాణ స్వీకారం చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

### చిన్న వయసులో పెద్ద బాధ్యత

22 ఏళ్ల వయసున్న నన్ను కళ్యాణి గ్రామ పంచాయతీ సర్పంచ్గ ఎన్నుకున్నారు. నేనెప్పుడూ సర్పంచ్ అవుతానని అనుకోలేదు. చిన్న వయసులోనే నాపై పెద్ద బాధ్యత పెట్టారు. నాపై ఉంచిన నమ్మకంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



**(చూడ నవ్య కళ్యాణి గ్రామ సర్పంచ్)**

### ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవ చేస్తా. ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అందరికీ అందేలా కృషి చేస్తా. రాజకీయ కొత్త అయినప్పటికీ గ్రామ సమస్య పరిష్కారానికి హోర్షణలకు కృషి చేస్తా



**(మాలోత్ ప్రియాంక గణేష్ సోమిర్యగాడి తండా సర్పంచ్)**

### నిస్వార్థంగా సేవలందిస్తా

గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా గెలిపించారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులతో గ్రామాన్ని అన్ని విధులుగా అభివృద్ధి చేస్తారు తనను నమ్ముకునే ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా.



**(రాధా నాగరాజు సాతేల్లి గ్రామ సర్పంచ్)**

### అవినీతి రహిత పాలన అందిస్తా

గ్రామాల్లో ఉన్న సమస్యలను గ్రామస్తుల అందరితో చర్చిస్తా ముందు ఏ సమస్యలను పరిష్కరిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందో వాటిపై ఫోగస్ చేస్తా అవినీతి రహిత పాలన అందిస్తా ఇంటి పనులపై గ్రామస్తులకు ఆహ్వాన కల్పించి అట్టి నిధులతో అభివృద్ధి పనులు చేపడతాం.



**(నాయక మంజుల, సాయిలు లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్)**

### అభివృద్ధి చేసి చూపిస్తా

గ్రామాల్లో ఏమి కావాలో ఏమి చేయాలో తెలిసిన వాడిని గ్రామంలో గత పాలకులు చేయలేని అభివృద్ధి చేసి చూపిస్తా. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సలహాలను పాటిస్తూ గ్రామంలోని ప్రజలందరికీ న్యాయం జరిగేలా ప్రాణాలికను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతా.



**( కొయ్యల వినోద రాజు వెల్లుట్లపేట గ్రామ సర్పంచ్ )**

# తపస్ కామారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా భూనేకర్ సంతోష్, చాటాపూర్ సత్యనారాయణ ఏకగ్రీవ ఎన్నిక

**గాంధారి, డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) కామారెడ్డి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం ఆదివారం కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న తపస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎన్నికల అధికారిగా తపస్ రాష్ట్ర నాయకులు రవీంద్రనాథ్ ఆర్య హాజరుకాగా, పరిశీలకులుగా రాష్ట్ర బాధ్యులు భాస్కరాచారి, రాంచంద్రం పాల్గొని ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.సమావేశం ప్రారంభంలో గత మూడేళ్ల కాలానికి సంబంధించిన జిల్లా కార్యవర్గ పనితీరు నివేదికను భూనేకర్ సంతోష్ సభ ముందు సమగ్రంగా సమర్పించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం, విద్యారంగ అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను ఆయన నివేదికలో వివరించారు.అనంతరం నిర్వహించిన జిల్లా కార్యవర్గ ఎన్నికల్లో భూనేకర్ సంతోష్ జిల్లా అధ్యక్షులుగా, చాటాపూర్ సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులను సమావేశంలో పాల్గొన్న సభ్యులు ఘనంగా అభినందించారు.ఈ సందరరేగా జిల్లా పూర్వ బాధ్యులు పుల్గం రాఘవరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించడం, భారతీయ సంస్కృతి%--%సాంప్రదాయాల పరిరక్షణ, అలాగే ఉపాధ్యాయుల హక్కులు, గౌరవం, భద్రత కోసం నిరంతరం పోరాటం




చేయడమే తపస్ సంస్థ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నూతన జిల్లా కార్యవర్గం ఈ లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో తపస్ జిల్లా బాధ్యులు లక్ష్మీపతి, దత్తచారి, ఆంజనేయులు, పవన్, రాజశేఖర్ స్వామి, సంతోష్, ప్రవీణ్, శ్యామ్, సత్యనారాయణ, అనిల్, తారాచంద్, కైలా శ్రీనివాస్‌తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

### జిల్లా స్థాయి గణిత పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్21(ప్రజాజ్యోతి):**

జిల్లా స్థాయిలో నిర్వహించిన గణితం ప్రతిభ పోటీల్లో నాగిరెడ్డిపేట్ మండల కేంద్రానికి చెందిన శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫీ తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన అబాకస్ వేదిక్ గణితంలో పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులు ప్రతిభ పోటీల్లో పాల్గొన్నారు.అందులో ఆరుగురు విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఛాంపియన్లుగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థుకు ప్రత్యేకంగా అభినందలు తెలిపారు.



# ప్రమాణ స్వీకారానికి ముస్తాబైన గ్రామపంచాయతీలు

**రాజంపేట డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముందు గ్రామపంచాయతీలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. జీపీ భవనాలకు నూతన రంగులు వేసి, వీధి దీపాలు ఏర్పాటు చేసి, కార్యాలయాలు%--%సభ మండపాలను శుభ్రపరిచి అలంకరణలు చేపట్టారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానుండటంతో గ్రామాల్లో ఉత్సాహం నెలకొంది. గ్రామాలవారీగా నియమించిన ప్రత్యేక అధికారులు నేడు నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. స్పెషల్ అధికారుల పాలనకు నేటితో ముగింపు పలకనుండగా, గ్రామ పాలన మళ్లీ ప్రజాప్రతినిధుల చేతుల్లోకి రానుంది. నిధుల కొరతతో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం నూతన సర్పంచ్‌లకు సవాలుగా మారనుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. అయితే కొత్త పాలకవర్గం గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# ఐఎంఏ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్





**కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 21. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కామారెడ్డి డాక్టర్స్ 2025 2026 సంవత్సరం పురస్కరించుకొని పలు క్రీడా కార్యక్రమాలు మొదలుపెట్టడం జరిగింది ఈ క్రీడ కార్యక్రమంలో టెన్నిస్ క్రికెట్ చెస్ చాలా క్రీడల్లో కామారెడ్డి డాక్టర్స్ అందరూ వారి వారి కుటుంబాలతో పాల్గొని విజేతలైన వారికి బహుమతులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందిస్తున్నారు ఇట్టి కార్యక్రమం జనవరి 4 వరకు జరుగుతుందని క్రీడాలో ప్రతి ఒక్కరూ రాణించాలని క్రీడల వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చు అని డాక్టర్స్ అందరూ తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ కామారెడ్డి ప్రెసిడెంట్ డాక్టర్ డి మల్లికార్జున రావు. సెక్రెటరీ డాక్టర్ ఎం శ్రీధర్. ట్రెజరర్ డాక్టర్ ఎం సంతోష్ కుమార్ మరియు కామారెడ్డి మహిళా డాక్టర్స్ ఇతర డాక్టర్స్ వారి కుటుంబం మరియు వారి చిన్నారులతో సహా పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ తో 164 కేసుల పరిష్కారం

**ఎల్లారెడ్డి, నవంబర్ 15,(ప్రజా జ్యోతి)**

కక్షిదారులకు ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా ఖర్చు లేని అంతిమ న్యాయం లభిస్తుందని, ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు జడ్జీ సుష్మ అన్నారు. శనివారం సుప్రీం కోర్టు, హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయసేవాధికార సంస్థ అధ్వర్యంలో స్థానిక కోర్టులో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి సుష్మ మాట్లాడుతూ....కక్షీదారులు క్షణికావేశంతో గొడవ పడి కోర్టు చుట్టూ తిరగడంవల్ల , సమయం వృథా అవుతోందని, ఇరువురు రాజీ పడితే గెలుపు ఇద్దరిది అవుతోందని తెలిపారు. లోక్ అదాలత్ లో ఇచ్చిన తీర్పుకు చట్ట బద్ధత ఉంటుందని, తద్వారా కక్షిదారులకు ఖర్చు లేని అంతిమ న్యాయం లభిస్తుందని అన్నారు. అనంతరం మున్సిఫ్ కోర్టు పరిధిలోని ఎల్లారెడ్డి, లింగంపేట్, గాంధారి, నాగిరెడ్డిపేట్ మండలాల నుంచి వచ్చిన 164 కేసులను పరిష్కరించడం జరిగింది. వీటిలో సివిల్ తగాదాలు 5, క్రిమినల్ కేసులు 32 వీటికి 8,800 జరిమానాలు విధించగా, 127 పి టి కేసులకు 2,63,337 రూపాయల జరిమానాలు విధించడం జరిగిందని జడ్జి సుష్మ తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో బార్ అసోసియేషన్ న్యాయవాదుల అధ్యక్షులు గోపాల్ రావు, ఎ జి పి నవీద్ పర్వేజ్, న్యాయవాదులు నామ శ్రీనివాస్ రావు, సాయిప్రకాష్ దేశ్పాండే, సతీష్ కుమార్, నామ శ్రీకాంత్, పద్మ పండరి, కోర్ట్ సిబ్బంది రాజ్ మోహన్, లిఖిత్, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రామారెడ్డి మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**రామారెడ్డి డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి మండలంలోని వివిధ పత్రికల విలేకరులు హాజరయ్యారు.ఈ ఎన్నికల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సుధాకర్ గౌడ్, కోశాధికారిగా కడెం భైరయ్య ఎన్నికయ్యారు. సభ్యులుఎల్లయ్య,మారుతీ, రా%శీ%మ్మూర్తి, శ్రీకాంత్ ఉన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ.. విలేకరుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. మండలంలోని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో విలేకరులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పత్రికా స్వేచ్ఛను అందరూ కాపాడాలని కోరారు.ఈ సందర్భంగా విలేకరులందరూ



ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని విలేకరులు మిత్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ వార్డుల అభివృద్ధికి సహకరించాలి

**.. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని వినతి**

**ఇందల్వాయి, ప్రజా జ్యోతి న్యూస్ (21) డిసెంబర్**

ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన లోకని గంగామణి గంగారం,ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు,నాగపురి కన్నయ్య గౌడ్,తుమ్మల గంగ నరసవ్వ నరసయ్య,లను శ్రీ లక్ష్మీనరసింహస్వామి కమిటీ సభ్యులు,సదర్ పెద్దమనిషి దాసరి అంజయ్య,సర్పంచ్ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు,బీఎస్పీ రాష్ట్ర నాయకులు పాశం కుమార్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కమిటీ సభ్యులు మాట్లాడుతూ నరసింహ స్వామి గుడి అభివృద్ధికి సహకరించాలని వారు ఈ సందర్భంగా సర్పంచ్ కు విన్నవించారు గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ నిర్మాణం చేపట్టినప్పటికీ అభివృద్ధి పనులు ఇంకా కొన్ని మిగిలి ఉన్నాయని వారి దృష్టికి తీసుకెళ్లారు భక్తులు అధిక సంఖ్యలో పెరుగుతుండడంతో ఆలయ మందిరం ఆవరణలో భక్తులకు సదుపాయాలు కల్పించేందుకు నిధులు కేటాయించేలా గుడి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు తొగరి నర్సయ్య, గన్నారం చిన్న నరసయ్య, సభ్యులు దాసరి శంకర్,జెగ్గ రాములు, పాశం చిన్న నరసయ్య,ఎరుకల దేవేందర్,చిన్న గంగారం, కమ్మరి బుదయ్య, ఉందరు పెద్ద గంగారం, కమ్మరి చిన్న కాశీరాం,రూరల్ బిఎస్పీ కన్వీనర్ సున్నం నరేష్ కుమార్, సున్నం చిన్న నరసయ్య,కమ్మరి గంగారం, సూకూరు రాజయ్య, కమ్మరి బాబులు,తదితరులు పాల్గొన్నారు



## ప్రమాణ స్వీకారానికి సర్వం సిద్ధం

**ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా**



**రామారెడ్డి డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వం నిర్వహించిన స్థానిక సంస్థల పంచాయితీ ఎన్నికలు పూర్తయిన సందరరేగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం నేడు మండల కేంద్రంలోని ఆయా గ్రామాలలో నూతన అధ్యాయానికి కొలువుదీరనున్న నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి లాంఛనంగా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆయా గ్రామ పంచాయతీల కు సెక్రెటరిలు ప్రత్యేక చొరవతో నూతన పంచాయితీ పాలకవర్గానికి ప్రమాణ స్వీకార మహోత్సవం సందరరేగా సర్వం సిద్ధం చేసినట్లు, నూతన సర్పంచులకు, ఉపసర్పంచులకు, వార్డు మెంబర్లకు, శుభాకాంక్షలు తెలుపుతూ మండల ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా తెలిపారు.

## నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లకు సన్మానం





**రామారెడ్డి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ కీ నవీన యూత్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ బండి ప్రవీణ్ కుమార్,కీ ఉపసర్పంచ్ హనుమాయల నవీన్,లకు నవీన యూత్ సంఘ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గోనడం జరిగింది.

## ధర్పల్లి ఎస్ఐగా బాధ్యతలు తీసుకున్న సామ శ్రీనివాస్

**ధర్పల్లి డిసెంబర్/ 21 (ప్రజా జ్యోతి)**



ఎస్సై కళ్యాణి దీర్ఘకాల సెలవులపై లో వెళ్లడం తో ఎస్ఐగా సామ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారుఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ధర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలందరూ సహకరించాలీ ముఖ్యంగా యువత చెడు మార్గాలు పట్టకుండా వారి భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకోవాలని ఏ చిన్న కేసులైన యువతకు శిక్షనే అవుతుంది ఎందుకంటే ఏ ప్రైవేటు ఉద్యోగానికైనా ప్రభుత్వ ఉద్యోగానికైనా, ఫారిన్ కంట్రీ లు, విదేశాలకు వెళ్లాలంటే పోలీస్ క్లియరెన్స్ అడుగుతారు ఈ క్లియరెన్స్ సర్టిఫికెట్ లేకుంటే ఇక్కడే ఆగిపోతారు కాబట్టి యువత ఎట్టి పరిస్థితులలోను చెడు మార్గాలు పట్టకూడదని అలాగే ఎలాంటి గుడుంబా గాని గంజాయి గానీ మత్తు పదార్థాలు గాని సప్లై చేస్తున్నటువంటి విషయం మీకు తెలిస్తే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయండి అలాంటి వాటిని అరి కట్టిస్తాను అని ఆయన అన్నారుఅందరూ హెల్మెట్ ధరించాలి ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలి మందు తాగి డ్రైవింగ్ చేయొద్దు అలా చేస్తే మీ ప్రాణమే కాకుండా ఎదుటి వాళ్ళ ప్రాణాలు కూడా పోవడానికి కారణం అవుతారుఇంకా ర్యాలీలు, డీజేలు, పర్మిషన్ తోని మాత్రమే జరుపుకోవాలని పర్మిషన్ లేకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు

# మన్నించు మహాత్మా మన్నించు

## దేవీప్రసాద్, బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) డిసెంబర్.21**

గ్రామీణ ఉపాధిహామీ పథకానికి మహాత్మాగాంధీ పేరు తొలిగించి 'రామ్' అని నామకరణం చేసి బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు అందరినీ ఆగ్రహానికి గురిచేసింది. 140 కోట్ల భారతీయులకు జాతిపిత అయిన మహాత్మాగాంధీ పేరిట 2005లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించింది. 2006-07లో దేశంలోని 200 వెనుకబడిన జిల్లాల్లో ప్రారంభించిన ఈ పథకాన్ని 2008-09లో అన్ని రాష్ట్రాల్లో అమలు చేశారు.

అయితే, ఈ పథకం పేరును మారుస్తూ కేంద్రప్రభుత్వం 197/2025 బిల్లు ప్రవేశపెట్టింది. దీనికి 'జీ-రామ్-జీ' పేరు పెట్టి ఎవరైనా వ్యతిరేకిస్తే రాముడిని వ్యతిరేకించారనే భావన కలిగే విధంగా వ్యవహరిస్తున్నది. పథకం పేరు మార్చినంత మాత్రాన గత విధానాలకు మించి గ్రామీణ పేదలకు ఆర్థిక వెసులుబాటుతో పాటు జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అనుకోవడం పొరపాటే.

ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే కేంద్రం నూతన చట్టాన్ని తీసుకొచ్చింది. ఇప్పటికే అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు ఈ పథకం మోయలేని భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో ఉపాధి పనులకయ్యే ఖర్చులో 40 శాతం రాష్ట్రాలు భరించాలని నిబంధన విధించడం సబబు కాదు. పనుల ప్రాంతాలను, పనుల స్వరూపాన్ని నిర్ణయించే పూర్తి అధికారం కేంద్రానికి మాత్రమే ఉండటం గమనార్హం.

రాష్ట్రాల హక్కులను, ఆకాంక్షలను హరించే విధంగా కేంద్రం చట్టంలో మార్పులు చేసింది. ఒకవేళ పని వ్యయం ఎక్కువైతే మిగిలిన పని ఖర్చు పూర్తిగా రాష్ట్రమే భరించాలి. కొత్త చట్టంలో కార్మికులకు ఉపాధి కల్పించే రోజులను 100 నుంచి 125కు పెంచామని చెప్తూనే, వ్యవసాయ పనులు జరిగే సమయంలో రెండు నెలలు ఉపాధిహామీ పనులు నిషేధించడాన్ని ఎట్లా అర్థం చేసుకోవాలి?

కార్మికులకు పని దినాలు కల్పించాల్సిన ప్రభుత్వం యంత్రాలను ఉపయోగించే విధంగా ఎందుకు మార్పులు చేసిందో చెప్పాలి? ప్రస్తుతమున్న కేంద్ర పథకాల్లో చాలా క్రియాశీల కార్యక్రమంగా అమలవుతున్న పథకం నరేగా. ఇప్పటివరకు 90 శాతం నిధులు కేంద్రం ఇవ్వడంతో రాష్ట్రాలకు ఆర్థిక భారం తప్పింది. దాని వల్ల రాష్ట్రాలు అనేక పథకాలను రూపకల్పన చేసి గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కృషిచేశాయి. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో జాబ్‌కార్డులు ఉన్న 9 కోట్ల మందిలో 4 కోట్ల మంది మాత్రమే ఉపాధి పొందారు. 2025-26లో ఈ సంఖ్య గణనీయంగా తగ్గింది. బడ్జెట్ కేటాయింపులు కూడా భారీగా తగ్గాయి. 2020-21లో ఈ పథకానికి రూ.1.11 లక్షల కోట్లు కేటాయించగా, 2025-26 నాటికి అవి రూ.80 వేల కోట్లకు పడిపోయాయి.

గ్రామీణ ఉపాధిహామీ పథకం గ్రామీణ భారతంలో కోట్ల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించింది. నిరుపేదలకు భరోసా ఇచ్చింది. వృద్ధులు, మహిళలకు ఆర్థిక భద్రత కల్పించింది. అయితే, మోదీ ప్రభుత్వం తెస్తున్న వికసిత్ భారత్ జీ-రామ్-జీ బిల్లు కార్మికులకు ఉన్న పని హక్కును కాలరాసే విధంగా ఉన్నది. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మాగాంధీ క్రియాశీల పాత్ర పోషించారు.

ఇది స్వాతంత్ర్య సంగ్రామం నుంచి ఆయన చరిత్రను చెరిపివేసే కుటిల ప్రయత్నం తప్ప మరొకటి కాదు. రాజకీయ అవసరాల కోసం కేంద్రం ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాలకు మాత్రమే న్యాయం చేస్తామని బెదిరించే విధంగా చట్టంలో అధికారాలన్నీ కేంద్రం చేతుల్లో ఉంచుకోవడం దారుణం. బీజేపీ అధికారంలోకి వచ్చాక అనేక పథకాల పేర్లు మార్చింది.

ఫెడరల్ స్ఫూర్తిని విస్మరిస్తూ చట్టాల విధానాలను రూపొందించింది. పేర్ల మార్పే తప్ప పేద ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు. చట్టంలో మార్పులు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు. 2014 నుంచి ఇప్పటివరకు 32 పథకాల పేర్లను బీజేపీ ప్రభుత్వం మార్చింది. అంతేకాదు, చాలా పథకాల పేర్లు హిందీ భాషకు, ముఖ్యంగా ఉత్తర భారతానికి ప్రాముఖ్యం ఇచ్చే విధంగా ఉన్నాయి. పథకాల పేర్లలో గతంలో ఉన్న నెహ్రూ, గాంధీ పేర్లు తొలగించి దీన్ దయాల్, అటల్ బిహారీ వంటి బీజేపీ సిద్ధాంతకర్తల పేర్లను చేర్చింది. ఈ మార్పులో భాగంగా దేశంలో పేదరికం తగ్గిందని చెప్తూ, గ్రామీణ ఉపాధిలో పేదలకు పని లేకుండా చేసే విధానాలు అమలు చేయడం అమానుషం.

ఏడాది చర్చల తర్వాతే పాత చట్టం అమల్లోకి వచ్చింది. కానీ, కొత్త చట్టంపై కనీసం పార్లమెంట్ సభ్యులతో అయినా చర్చించకపోవడం విడ్డూరం. కొత్త పథకంలో సామాజిక స్థితిగతులకు అనుకూలంగా, ఫెడరల్ స్ఫూర్తితో సమూల మార్పులు తీసుకువచ్చే వరకు అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలి.

కేసీఆర్ పదేండ్ల పాలనలో పేర్లను కాదు, ప్రజలకు లబ్ధి చేకూరేలా విధానాలను మార్చారు. గతంలో ఉన్న ఎన్నో పథకాలను అదే పేరుతో కొనసాగించారనే విషయాన్ని గుర్తుచేసుకోవాలి. స్వాతంత్ర్య పోరాట యోధుల చరిత్రను కనుమరుగు చేయడానికి స్వాతంత్ర్య ఉద్యమంలో లేని బీజేపీ కుటిల యత్నం చేస్తున్నది. తమ భావజాలాన్ని ప్రభుత్వ వ్యవస్థలపై రుద్దాలని చూస్తున్నది.

కేంద్రంలో పేర్ల మార్పును వ్యతిరేకిస్తూనే తాము అధికారంలో ఉన్న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదే విధానాన్ని అమలు చేస్తున్నది. తెలంగాణలో రైతుబంధు పేరును రైతు భరోసాగా, ధరణిని భూ భారతిగా, ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా, టీఎస్‌ని టీజీగా మార్చింది. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను తీసివేసింది. కానీ, పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైంది. తెలంగాణ ఉద్యమంలో లేని రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ఆనవాళ్లను చెరిపివేసే కుటిలయత్నం చేస్తున్నారు. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందే అని చెప్పవచ్చు.

కేంద్రంలో పేర్ల మార్పును వ్యతిరేకిస్తూనే తాము అధికారంలో ఉన్న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదే విధానాన్ని అమలు చేస్తున్నది. తెలంగాణలో రైతుబంధు పేరును రైతు భరోసాగా, ధరణిని భూ భారతిగా, ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా, టీఎస్‌ని టీజీగా మార్చింది. తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను తీసివేసింది. కానీ, పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో విఫలమైంది.

# తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష 2026 దరఖాస్తు చివరి తేదీ జనవరి 21 లోపు

**- ప్రవేశ పరీక్ష వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 22న**

**- డి సి ఓ విజయ లలిత వెల్లడి**




ఇందల్వాయి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్ )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2026 ద్వారా 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు నిజామాబాద్ జిల్లా డి సీ ఓ జి విజయ లలిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా తెలంగాణ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీ సి వెల్ఫేర్, మైనారిటీ రెసిడెన్షియల్ సంస్థల ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించబడతాయని తెలిపారు. ప్రవేశ పరీక్ష వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 22న ఆదివారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు దరఖాస్తు చివరి తేదీ వచ్చే సంవత్సరం జనవరి 21 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, భోజనం, పుస్తకాలు, యూనిఫాములు, క్రీడా సామాగ్రితో పాటు ఐఐటి, నీట్, సియు, ఈటి వంటి జాతీయస్థాయి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని డిసిఓ విజయ లలిత తెలిపారు,దరఖాస్తులు పూర్తిగా ఆన్లైన్ విధానంలో స్వీకరించబడతాయని అర్హత కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు అధికారిక వెబ్సైట్లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, ప్రవేశాలు మెరిట్, రిజర్వేషన్ నిబంధన ప్రకారము ఇవ్వబడతాయని తెలిపారు, నిజామాబాద్ జిల్లా పరిధిలోని అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా డిసిఓ విజయ లలిత కోరారు..

# ఆలయాల దోపిడీకి పోలీసుల నిర్లక్ష్యమే కారణమా?

**బోధన్ డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి)**



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం మంగల్పహాడ్ గ్రామశివారులోని మల్లెపహాడ్ హనుమాన్ ఆలయంలో దొంగలు రెచ్చిపోయారు.

పంచలోహాలతో తయారైన సీతారామ సహిత లక్ష్మణ%-%ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తులను గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. సుమారు నాలపై వేల రూపాయలు విలువైన విగ్రహాలు అపహరణకు గురైనట్లు సమాచారం.ఆలయంలో భద్రతా ఏర్పాట్లు లేకపోవడం, గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగినప్పటికీ పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ దోపిడీకి అవకాశం కలిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ పూజారి నవీన్ తో పాటు గ్రామస్తులు ఫిర్యాదు చేసిన అనంతరం పోలీసులు కేసు నమోదు చేసుకున్నప్పటికీ, ఇప్పటివరకు నిందితుల ఆచూకీ లభించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పల్లె ప్రాంతాల్లోని ఆలయాల భద్రతపై పోలీసు శాఖ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నదని, రాత్రి గస్తీని పటిష్టంగా నిర్వహించడంలో విఫలమవుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. కోట్ల విలువైన దేవాలయ సంపదకు రక్షణ కల్పించడంలో పోలీసులు ఎందుకు విఫలమవుతున్నారనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, రాత్రి గస్తీని పెంచడం, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.